


## షార్ట్ ఫిలిమ్‌లో సిద్దిపేట పోలీసు కమిషనరేట్‌కు
# రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

పోలీసు(ప్లాగ్ డే) పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన షార్ట్ ఫిలిమ్స్ కామిటేషన్‌లో ఉత్సవ వంతులైన యువకులు నాలుగు షార్ట్ ఫిలిమ్స్ చేసి కమిషనర్ కార్యాలయంలో అందజేశారు. అందులో నుంచి సీపీ అధ్వర్యంలో రెండు షార్ట్ ఫిలిమ్స్ స్టేట్ పోటీలకు పంపించగా పవర్ అఫ్ పోలీసు షార్ట్ ఫిలిమ్‌కు రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతికి ఎంపికైనట్లు అడిషనల్ డీజీపీ కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు వచ్చాయి. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్ మాట్లాడుతూ షార్ట్ ఫిలిం మొదటి బహుమతికి ఎంపికైనందుకు పవర్ అఫ్ పోలీసు షార్ట్ ఫిలిం తీసిన నిర్వాహకులను అభినందించారు.

## దేశ ప్రజలు, సుఖం, అభివృద్ధి శాంతియుతంగా ఉండాలి

**డాక్టర్ చెన్న సిద్దరామ పండితారాధ్య శివాచార్య మహా స్వామిజీ**

**సదాశివపేట, నవంబర్ 18, ప్రభాతవార్త:** తల్లిదండ్రులకు నా పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలనే స్వార్థం ఉంటుంది. ఏ రంగం వారిని తీసుకున్న ఎంతో కొంత స్వార్థపరులైన వారే ఉంటారు. నిస్వార్థపరులు, నిగర్వి గురువు సమాజ దేశ ప్రజలు, సుఖం, అభివృద్ధి శాంతియుతంగా ఉండాలనే దృడ సంకల్పం గురువులది. మనవ ధర్మం జయమగుటకై తాను జపం తన అనుష్ఠానాలు చేస్తూ భక్తి, ముక్తి శిష్యులలో నింపుతూ మంచి మార్గంలో జీవనం సాగిస్తున్న శిష్యులను చూసి ఆనందిం పబడు తాడు గురువు. అందరు బాగుండాలనే తపనతో శ్రీ మద్ జగద్గురువులు సూర్య సింహాస నాధీశ్వరులు డాక్టర్ చెన్న సిద్దరామ పండితారాధ్య శివాచార్య మహా స్వామిజీ శ్రీశైలం పాదయాత్ర యాడూర్ నుండి ప్రారంభం చేసి శ్రీశైలం వరకు అనేక మంది భక్తులతో వస్తున్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం చింతలకుంటలో ప్రవేశం సాయంత్రం గుట్టలో ధర్మసభ కాబట్టి తెలంగాణ వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని మహాస్వామిజీకి స్వాగతం పలకాలని జిల్లా గౌరవ అధ్యక్షులు బాబుపాటిల్ కోరారు.



పాలమాకుల ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి హరీష్‌రావు

## ఆధ్యాత్మికత ఉట్టిపడేలా
# అతిరుద్ర యాగం

**- లోక కళ్యాణార్థం-విశ్వ శాంతి కోసమే యాగం**

**- 15 రోజుల పాటు అతిరుత్ర యాగం**

**సిద్దిపేట రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని సిద్దిపేటలో ఈనెల 19 నుంచి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి పర్యవేక్షణలో విశ్వ శాంతి మహాయగా మహోత్సంం, అయిత చండీ, అతిరుత్ర యాగాలు, సీతారామ సామ్రాజ్య పట్టాభిషేక వేడుకలు నిర్వహించనున్నారు. వేములవాడ కమాన్ సమీపంలోని మైదానంలో 15 రోజుల పాటు లోక కళ్యాణార్థం-విశ్వశాంతి కోసం నిర్వహించే అతిరుద్ర యాగానికి సర్వం సిద్దం చేశారు. అధ్యాత్మిక సంబురానికి సిద్దిపేట పట్టణం సిద్దమైంది. యాగంలో దాదాపు 800 మంది రుత్వికులు పాల్గొనున్నారు. యాగం దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు మ ంత్రి హరీష్‌రావు అతిరుద్ర యాగం పనులను పరిశీలించారు. సిద్దిపేటలో అయిత చండీ యాగం నిర్వహించడం గొప్ప పుణ్యమని మంత్రి పేర్కొన్నారు. అధ్యాత్మిక అలయాలకు నెలవు సిద్దిపేట అన్నారు. అయన వెంట టిఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, యాగ నిర్వహకులు తదితరులు ఉన్నారు.

**అలయ నిర్మాణానికి సహకారం అందిస్తా**

చండీ అమ్మవారి దయతో అందరూ బాగుండాలని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలోని శంభు దేవాలయంలో గత 5 రోజులుగా ద్వివేది జనమంచి సీతారామ శర్మ అధ్వర్యంలో నిర్వహిస్తున్న శత చండీ యాగంలో మంత్రి హరీష్‌రావు పాల్గొని శంభు దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ పాలమాకులలో వెయ్యి యేండ్ల క్రితం నిర్మించిన గుడి ఉండడం పాలమాకుల ప్రజల పూర్వజన్మ సుకృతం అన్నారు. అమ్మ దయతో అంతా మంచి జరిగి శంభు దేవాలయ గుడి పునర్ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని అలయ నిర్మాణానికి వ్యక్తిగతంగా, ప్రభుత్వం పక్షణ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీకాంత్‌రెడ్డి, అయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, పిఎసిఎస్ చైర్మన్ రమేష్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, నాయకులు వేణుచక్రవర్తి, ఐలయ్య, కనకయ్య, పరమేశ్వర్, రవి, కనకరాజు తదితరులు ఉన్నారు.

## పిఎం ఉపాధి కల్పన పథకం నిరుద్యోగులకు, యువకులకు ఉపయోగకరం

**-జిల్లా అదనపు కలెక్టర్ రమేష్**




సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రమేష్

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్18 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం నిరుద్యోగులకు, యువకులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిరుద్యోగులకు, యువతి యువకులకు, వివిధ డిపార్ట్‌మెంట్లలో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ తీసుకున్న వారికి ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి కల్పన కొరకు సూక్ష్మ, లఘు పరిశ్రమలు స్థాపించడం కోసం ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులు, యువకులు ఉపయోగించుకోవాలని సూచించారు. నూతనంగా ప్రారంభించే సూక్ష్మ తరహా పరిశ్రమలకకు రుణ సదుపాయం అందించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా తయారీ రంగ పరిశ్రమలకు 50 లక్షల వరకు, సేవా రంగ పరిశ్రలకు 20 లక్షల వరకు బ్యాంకు రుణం అందిస్తుందని తెలిపారు. దీనికి 15 శాతం నుండి 35 శాతం వరకు రాయితీ లభిస్తుందని, అలాగే లబ్ధిదారుని వాటా ప్రాజెక్టు వ్యయంలో 5 శాతం నుండి 10 శాతం వరకు ఉండాలని తెలిపారు. ప్రతిభవంతంగా నిర్వహించబడుతున్న ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం పీఎంఈజీపీ, ముద్ర, ఆర్ఈజీపీ పరిశ్రమల విస్తరణ కొరకు రెండో ఆర్థిక సహాయం కింద తయారీ రంగానికి ఒక కోటి వరకు, సేవారంగంలో 25 లక్షల వరకు రుణ సదుపాయం అందించడం జరుగుతుందని, ప్రాజెక్టు వ్యయంలో 15 శాతం ప్రభుత్వం రాయితీ అందిస్తుందన్నారు. 18 సంవత్సరాలు నిండి ఉండాలని, దీనికి ఆదాయ పరిమితి లేదని, ఐదు లక్షల ప్రాజెక్టు వ్యయం వరకు ఎటువంటి విద్యార్హత అవసరం లేదన్నారు. తయారీ రంగం పరిశ్రమకు 10 లక్షలు, సేవా రంగం పరిశ్రమకు 5 లక్షలకు పైబడిన వ్యయంకు కలిగిన ప్రాజెక్టుకు కనీస విద్యార్హత ఎనిమిదో తరగతి ఉండాలన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు ఆన్‌లైన్‌లో కేవీఐసీఆన్‌లైన్.జీవోవీ.ఇన్/పీఎంఈజీపీఈపీవోఆర్‌టీఏఎల్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణమూర్తి, లాడ్ డిస్ట్రిక్ మేనేజర్ వేణుగోపాల్‌రావు, ఖాదీ విలేజ్ ఇండ్రస్టీస్ కమీషన్ విష్ణుమూర్తి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కేశురాం, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ జెమ్లా నాయక్, ఎస్సీ కార్పొరేటషన్ విజయలక్ష్మీ, మెప్మా, కాది బోర్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు వ్యవసాయ మార్కెట్ కమిటి దుకాణా సముదాయాలు ప్రారంభం**

**నర్సాపూర్, నవంబర్ 18, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని నర్సాపూర్ వెల్దుర్తిలో రోడ్డులో గల మార్కెట్ యార్డు వద్ద నూతనంగా నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటి దుకాణా సముదాయాలను శనివారం ప్రారంభించనున్నట్లు నర్సాపూర్ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ అనసూయ అశోక్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సాపూర్‌లోని మార్కెట్ యార్డు వద్ద మార్కెట్ యార్డు నిధులు 81 లక్షలతో నూతనంగా 10 దుకాణా సముదాయాలను నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ దుకాణా సముదాయాలను స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిల చేతుల మిదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలతో పాటు జిల్లా గ్రంథాల చైర్మన్ చంద్రాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్ తదితరులు హజరవుతున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ అనసూయ అశోక్ గౌడ్ తెలిపారు.

## ఆయిల్‌ఫామ్ సాగు ప్రోత్సాహంపై
# ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆయిల్‌ఫామ్ సాగు ప్రోత్సాహంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణరెడ్డి, అయిల్‌ఫామ్ ఫార్మర్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, అయిల్ ఫెడ్ కార్పోరేషన్ ఎండి సురేందర్‌రెడ్డి, జీఎం సుధాకర్, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఉద్యానవన శాఖ డీడీ రామలక్ష్మీ, ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులతో జిల్లాలో సాగు అవుతున్న అయిల్‌ఫామ్ పంటపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రత్యామ్నాయంగా రైతులను అయిల్‌ఫామ్ సాగువైపు మళ్లించేందుకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతి నిధులపై ఉందన్నారు. నెలలోపు అయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. జిల్లాలో 50 వేల ఎకరాల సాగు లక్ష్యంగా రైతులను అ దిశగా ప్రోత్సహించాలన్నారు. వరి వేద సాగు, విత్తన సాగుకు జిల్లా అనుకూలంగా ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంట సాగుకు ముందుకు రావాలన్నారు.

**తపనతో ప్రాక్టీసు చేయండి :** మంత్రి హరీష్‌రావు పోలీసు ఉద్యోగ సాధనలో కీలకమైన దేహ దారుఢ్య పరీక్షకు ఫిజికల్ టెస్ట్ అభ్యర్థులు తపనతో ప్రాక్టీసు చేయాలని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సూచించారు. జిల్లా కేంద్రంలోని మల్టీ పర్పస్ హైస్కూల్‌లో పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకు జరుగుతున్న ఉచిత శారీరక దృఢత్వ శిక్షణ కేం ద్రాన్ని శుక్రవారం అకస్మికంగా సందర్శి ంచి మాట్లాడారు. పోలీసు ఉద్యోగాలు చేసేందుకు అంది వచ్చిన కెసిఆర్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాలు, ఉడకబెట్టిన కోడిగుడ్ల పంపిణీ జరుగుతున్న తీరను, పీఈటీలు ఇస్తున్న శిక్షణను అడిగి తెలుసుకున్నారు. ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగ సాధనలో కీలక దశకు చేరుకున్నారని కొన్ని రోజులు కష్టపడితే ఫిజికల్ టెస్ట్‌లల్లోను మంచి ఫలితాలు సాధించి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. అయన వెంట ఏసీపీ చల్లా దేవరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు తదితరులు ఉన్నారు.



ఆయిల్‌ఫామ్ సాగుపై సమీక్షా నిర్వహిస్తున్న మంత్రి హరీష్‌రావు

# ప్రజలు లేకుండానే ప్రజాభిప్రాయ సేకరణ

**- క్రషర్ ఏర్పాటును నిరసిస్తూ గ్రామస్థుల ఆందోళన**

**- వెనక్కి తగ్గే వరకు పోరాడుతాం**

**- ఊట్ల, రాలకత్వ గ్రామాల ప్రజలు**



నిరసన వ్యక్తం చేస్తున్న ఊట్ల, రాలకత్వ గ్రామాల ప్రజలు

**జిన్నారం, నవంబర్18 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని ఊట్ల, రాలకత్వ గ్రామాల మధ్య గల సర్వే నెంబర్ 829/1, 286 లలో గల భూమిలో లావణ్య ప్రసాద్ స్టోన్ క్రషర్ ఏర్పాటుకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని అధికారులు తూతూమంత్రంగా ముగించారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు చేపట్టిన ప్రజాభిప్రాయప సేకరణ సమావేశం ప్రజలు హాజరు కాకముందే ముగిసింది. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు ఈ మీటింగ్‌కు అర కిలోమీటర్ దూరంలో రోడుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. క్రషర్ ఏర్పాటు చేయొద్దంటూ ఫ్లకార్డులు ప్రదర్శించారు. అంతేకాదు ఈ సమావేశానికి వచ్చిన జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభకర్‌ను రోడ్డుపైనే అడ్డుకొని కంకర క్వారీ ఏర్పాటు ఆలోచనను విరమించు కోవాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు తమ పోరాటం ఆగదని వెల్లడించారు. గ్రామస్థులు ఆందోళన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పటాన్‌చెరువు డీఎస్పీ భీంరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



సమావేశంలో ఖాళీ కుర్చీలు

## అర్థరాత్రి అక్రమార్కుల పంజా..
# అటవీ అధికారులపై ముప్పేట దాడి

**ప్రాణాల కోసం పరుగులు తీసిన అధికారులు**

**పాపన్నపేట, నవంబరు18, ప్రభాతవార్త :** అర్ధరాత్రి అటవీ ప్రాంతాన్ని నరికి భూమిని చదును చేస్తున్న గ్రామస్తులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన అటవీ శాఖ అధికారులపై గ్రామస్థులు దాడికి పాల్పడి చితకబాదిన సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని నామాపూర్ గ్రామ శివారులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత అటవీ శాఖ అధికారి సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం బీట్ పరిధి నామాపూర్ గ్రామ శివారులో 70వ కంపార్ట్‌మెంట్ ప్రాంతంలో సుమారు 20ఎకరాల అటవీ భూమిలోని మొక్కలను ధ్వంసం చేసి గ్రామస్థులు భూమిని చదును చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు అటవీ శాఖ రేంజ్ అధికారి, సెక్షన్ అధికారితో పాటు ఇరువురు బీట్ అధికారులు గురువారం అర్ధరాత్రి అటవీశాఖ వాహనంలో సంఘటన స్థలానికి చేరుకుని భూమిని చదును చేస్తున్న గ్రామస్థులను అడ్డుకునే ప్రయత్నంలో ఆగ్రహానికి గురైన గ్రామస్థులు వచ్చిన అధికారులపై కర్రలు, రాళ్లతో దాడికి ఎగబడడంతో అధికారులు వారి బారినుండి తప్పించుకునేందుకు దొరికిన వారిని దొరికినట్లు కర్రలతో చితకబాదారు. ప్రాణాలు కాపాడుకోవడానికి అధికారులు పరుగులు పెట్టి వచ్చిన వాహనంలో పారిపోయో ప్రయత్నం చేస్తుండగా ఆవేశంలో ఉన్న గ్రామస్థులు వాహనంపై సైతం దాడిచేయడంతో వాహనం అద్దాలు ధ్వంసమయ్యాయి. దాడికి గురైన అధికారులు మెదక్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

**అవగాహన కల్పించినా ఆగని అక్రమాలు**

ఇటీవల గ్రామస్థులు అటవీశాఖ భూమిలోని మొక్కలు ధ్వంసం చేయడంతో విషయం తెలుసుకున్న సెక్షన్ ఆఫీసర్ రమేష్ గ్రామానికి చేరుకుని గ్రామస్థులకు అవగాహన సైతం కల్పించి వారికి అటవీ భూమిలోని మొక్కలను తొలగించి భూమిని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో పాటు అటవీ భూములు కాపాడాలని గ్రామస్థులను కోరారు.

**సరే అంటారు సమస్య సృష్టిస్తారు**

అటవీశాఖ అధికారులు చెప్పినప్పుడు గ్రామస్థులు మూకుమ్మడిగా మాట ఇస్తారు తప్ప ఆచరణలో మాత్రం పట్టదు. ఎన్నిసార్లు అధికారులు అవగాహన కల్పించినా అక్రమార్కులు వారికి తోచిందే చేస్తున్నారు. రాత్రి సమయంలో అధికారులు ఉండరని, గుట్టు చప్పుడు కాకుండా మొక్కలను ధ్వసం చేసి ట్రాక్టర్ సహాయంతో కొద్దికొద్దిగా చదును చేసుకుంటూ అటవీ భూమిని కబ్జా చేస్తున్నారు.

ఇదిలా ఉండగా ఈ విషయంపై జిల్లా అటవీశాఖ అధికారి రవి ప్రకాష్‌ను వివరణ కోసం ప్రయత్నించగా అందుబాటులో లుకపోవడంతో రేంజ్ అధికారిని పలుమార్లు ప్రయత్నించగా విషయం చెప్పడానికి నిరాకరించారు. కాగా గురువారం రాత్రి జరిగిన సంఘటనలో ఆయన ప్రత్యక్షంగా పాల్గొవడమే కాకుండా దాడికి గురై పరుగులు తీసినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది.





చికిత్స పొందుతున్న అధికారులను పరామర్శిస్తున్న దృశ్యం

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**రాయపోల్, నవంబర్ 18, ప్రభాతవార్త:** దౌల్తాబాద్, రాయపోల్ మండలలాల వ్యాప్తంగా శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలవరకు విద్యుత సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ వాసుదేవ్ రావు తెలిపారు. 33 కెవి లైన్ మరమ్మతు పనులు, విద్యుత్ సబ్‌స్టేషన్‌ల మరమ్మతు పనుల కారణంగా విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. తిరిగి మధ్యాహ్నం 3గంటల నుంచి విద్యుత్ సరఫరా ఉంటుందని ఆయన తెలిపారు. దౌల్తాబాద్, రాయపోల్ మండలాల్లోని ప్రజలు ఈ అసౌకర్యాన్ని గుర్తించి సహకరించాలని ఆయన కోరారు.



బహుమతులతో ఖేడ్ గిరిజన గురుకుల విద్యార్థులు

## రాష్ట్ర స్థాయి క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులు

**నారాయణఖేడ్, నవంబర్ 18 ప్రభాతవార్త:** రాష్ట్ర గిరిజన గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరవ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో నిర్వహించిన ఆట పోటీల్లో నారాయణఖేడ్ గిరిజన గురుకుల విద్యార్థులు తమ సత్తా చాటి బహుమతులను గెలుచుకున్నారని నారాయణఖేడ్ గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ డాక్టరు సల్లా విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆయన పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు గిరిజన పాఠశాలలో ఈనెల 12, 13, 14, 15 తేదిల్లో రాష్ట్ర స్థాయి ఆట పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నారాయణఖేడ్ గిరిజన గురుకులాం చెందిన విద్యార్థులు వివిధ విభాగాలలో తమ ప్రతిభను కనబరిచారు. తోమ్మిదవ తరగతికి చెందిన ఎన్.ప్రవీన్ వ్రెస్లింగ్‌లో బంగారు పథకం, పదవ తరగతికి చెందిన ఆర్.సునిల్ డిస్కస్‌తో రజీత పతకం, పదవ తరగతికి చెందిన ఆర్.సురేష్ బాక్సింగ్‌లో రజితపతకం, ఎనిమిదవ తరగతికి చెందిన జె.కిరణ్, సి.హెచ్.ఆకాష్‌లు వ్రెస్లింగ్‌లో కాంస్య పతకాలనున సాదించారు. క్రీడల్లో రాణించి ఇంటర్ సొసైటీ క్రీడలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టరు సల్లా విజయ్‌కుమార్ మరియు సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఇందుకు పీఈటీ సయ్యద్ సోయల్ ప్రోత్సహంతో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో ఈ బహుమతులను గెలుచుకోవడం సాధ్యమైందని ప్రిన్సిపాల్ అభినందించారు. వెస్ ప్రిన్సిపాల్ చంద్రకళ, పి.డి. బి.బాబులాల్, సయ్యద్ సోహేల్, పాఠశాల సిబ్బంది, దామ్లనాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూములను గుంజుకుంటున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

**దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రఘునందన్‌రావు

**గజ్వేల్, నవంబర్ 18 (ప్రభాతవార్త):** టిఆర్ఎస్ ప్రభుత్వంలో భూసేకరణ పేరుతో పేదల భూములను లాక్కుంటున్నారని దుబ్బాక బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు విమర్శించారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని మారుతి మెస్ హోటల్ ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతుల వద్ద భూములను గుంజుకోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, సిఎం సొంత నియోజకవర్గంలోని గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి సంగుపల్లి గ్రామంలో భూము లు పోతున్నాయనే ఆవేదనతో రైతు ఆత్మహత్య చేసుకున్నాడని, సుమారు 180 ఎకరాలు ప్రభుత్వం తీసుకుంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. భూదాన్‌గా ఉన్న భూములను ప్రభుత్వం తీసుకుంటూ వారికి ఇష్టం వచ్చినట్లు నష్టపరిహారం చెల్లించడం మంచిదికాదన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్‌రావు, బిజెపి నాయకులు నలగామ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్, శ్రీనివాస్‌చారి, యెల్లు రాం రెడ్డి, ఉప్పల మధుసూదన్, బండారు మహేష్ పాల్గొన్నారు.

## ఎస్‌డిఎఫ్ నిధులతో సిసిరోడ్లు, సిసి డ్రైనేజీలు

**చింతా ప్రభాకర్**

**సదాశివపేట, నవంబర్ 18, ప్రభాతవార్త:** మండలంలోని తొమ్మిది గ్రామాలకు ఎస్‌డిఎఫ్ నిధులతో గ్రామానికి 20లక్షల చొప్పున 1కోటి 80లక్షల రూపాయలతో సిసిరోడ్లు, సిసి డ్రైనేజీలు, మహిళ భవనముల నిర్మాణానికి నాగులపల్లి, కోనాపూర్, ఆరూర్, వెల్గిరిపేట, తంగడపల్లి, మద్దికుంట, కంబాలపల్లి, నాగ్సాన్‌పల్లి, పెద్దాపూర్ గ్రామాలలో శుక్రవారం కొబ్బరికాయ కొట్టి పనులను రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసిఆర్ గ్రామానికి 20లక్షల రూపాయలు మంజూరీ చేసిన విషయం తెలిసిందే. ఇట్టి పనులను నాణ్యతతో కూడినట్లు పనులు చేయాలని గ్రామ సర్పంచులకు, ఎంపిటిసిలకు, నాయకులకు, అధికారులకు సూచించారు. పనులను మంజూరీ చేసినందుకు ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు గ్రామాల తరపున ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమాలలో డిసిసిబి వైస్ చైర్మన్ మాణిక్యం, ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, సోసైటి చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు పెద్దగొల్ల ఆంజనేయులు, ఆరిఫోద్దిన్, ఎంపిటిసిలు సునితా సుధాకర్, లలిత, మాధవరెడ్డి, సత్యనారా యణ, సంతోష్‌గౌడ్, అహ్మద్ ,సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునిగే నవీన్, ఏసయ్య, లక్ష్మారెడ్డి, నగేష్, సంగమేశ్వర్, హన్మంత్‌రెడ్డి, సిద్దన్న, మధు, శ్రీహరి, శేఖర్, శ్రీనివాస్, సలావుద్దిన్, నరేష్‌గౌడ్, అశోక్‌కుమార్, కృష్ణ, మాజీ సర్పంచులు రాములు, శివకుమార్, కుమార్‌గౌడ్, అంజయ్య, వెల్టూర్ సత్యం, నభిన్‌సాబ్, రాదేశ్యామ్, మల్లేశం, అంజిరెడ్డి, సుధీర్‌రెడ్డిలు పాల్గొన్నారు.



పనులకు శంఖుస్థాపన చేసిన కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్

# వేములఘాట్ గ్రామస్థుల ఆందోళన

**ప్రభుత్వం ఓపెన్ ప్లాట్లు అందించే వరకు నిరసన ఆగదు : గ్రామ సర్పంచ్ సిద్దిపేట బాలయ్య**



వేములఘాట్ గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తున్న నిర్వాసితులు

**గజ్వేల్, నవంబర్ 18 (ప్రభాతవార్త):** మల్లన్నసాగర్‌లో భూములు కోల్పోయిన బాధితులు అయిన వేములఘాట్ గ్రామస్తులకు ఇంత వరకు ఓపెన్ ప్లాట్లు మంజూరు చేయలేదని గ్రామ సర్పంచ్ సిద్దిపేట బాలయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. శుక్రవారం వేములఘాట్ గ్రామంలో గ్రామస్తులు అంతా కలిసి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సిద్దిపేట బాలయ్య మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం వేములఘాట్ గ్రామాన్ని బలవంతంగా ఖాళీ చేయించి మిమ్మల్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారని, ప్రస్తుతం ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉన్న గ్రామాలకు అధికారులు ముఖం చూపించడానికి జంకుతున్నారన్నారు. గ్రామంలో 970 మంది లబ్ది దారులకు ప్లాట్లు మంజూరు చేస్తామని చెప్పి 700 మందికి ప్లాట్ల సర్టిఫికెట్లు జారీచేసి ఇంత వరకు చూపించడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన లేఔట్‌లో గ్రామానికి చెందిన ముస్లీంలు దర్గా నిర్మించగా రాత్రికి రాత్రే గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేశారని, ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లలోనే ఇంతటి అన్యాయానికి పాల్పడితే మేము ఎలా బ్రతకాలన్నారు.

కోర్టు స్టేల పేరుతో కాల యాపన చేస్తున్నారని, ముంపు గ్రామస్తులకు ప్రభు త్వం ఇచ్చిన కిరాయిలు సైతం ఇవ్వలేదని, వెంటనే ముంపు గ్రామమైన వేములఘాట్ ప్రజల సమస్య లను పరిష్కరించకుంటే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. వేములఘాట్ గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తున్నట్లు అధికారులు తెలుసుకొని సిద్దిపేట ఆర్డీఓకు ఫోన్‌చేసి మీ సమస్యలను మూడునాలుగు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎల్దె బాలకిషన్, గ్రామస్తులు రంగారెడ్డి, లక్ష్మాపురం కనకయ్య, నాగరాజు, మహేందర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వనతిపత్రం అందజేస్తున్న రైతులు

## అక్రమ బ్లాస్టింగ్‌లపై చర్యలు తీసుకోవాలి

**-రామంతాపూర్ గ్రామ రైతుల ఆందోళన**

**వెల్దుర్తి, నవంబర్ 18 ప్రభాతవార్త:** మాసాయిపేట మండల పరిధిలోని రామంతాపూర్ గ్రామం సమీపంలో ఉన్న వైష్ణవి స్టోన్ క్రషర్ భారీ బ్లాస్టింగ్‌లు చేయడంతో రాళ్లు పంట పొలాల్లో పడి పంట నష్టంతో పాటు చెట్లు సైతం విరిగి పోతున్నాయని రామాంతాపూర్ గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం మధ్యాహ్నం భారీ బ్లాస్టింగ్ చేయడంతో దగ్గరలో ఉన్న వరి పంట పొలాల్లో రాళ్లు పడ్డాయని, గ్రామంలోకి సైతం పెద్ద శబ్దంతో రాళ్లు వస్తున్నాయని, పంటలు దెబ్బతినడంతో పాటు బోరు బావులు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సంఘటన స్థలాన్ని స్థానిక తహశీల్దార్ మాలతి, ఆర్ఐ దన్‌సింగ్‌లు పరిశీలించారు. ఈ మేరకు వైష్ణవి స్టోన్ క్రషర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని రైతులు వినతిపత్రం అందజేశారు. యాజమాన్యానికి ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వం లక్షల రూపాయల వెచ్చించి నిర్మించిన డంపుయార్డు రేకులపై రాళ్లు పడటంతో రంధ్రాలు పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నర్సింలు, యాదగిరిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ డిఆర్‌డివో భీమయ్య



ధాన్యాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ డీఆర్‌డీవో భీమయ్య

**వెల్దుర్తి, నవంబర్ 18 ప్రభాతవార్త:** మండలపరిధిలోని శేరిలా, మహమ్మద్‌నగర్ తండా, అక్కమ్మపల్లి, దామరంచ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం అడిషనల్ డీఆర్‌డీవో భీమయ్య సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో రికార్డులను, ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టోకెన్లు అందజేసి రైతులు ఇబ్బందులకు గరికాకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం శంకర్, భిక్షపతి, రాజు పాల్గొన్నారు.

## తూకంలో అవకతవకలకు పాల్పడితే చర్యలు: ఎంపిపి



మల్లుపల్లిలో కొనుగోలు కేంద్రాలను పరిశిలిస్తున్న ఎంపీపీ

**మెదక్, నవంబర్ 18, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు రైతులు సౌకర్యాలు కల్పించాలని ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీ రెడ్డి తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండల పరిధి మల్లుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశిలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తూకంలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ పీఎసీఎస్ చైర్మన్ ఆవుల గోపాల్‌రెడ్డి, నాయకులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలి



అంబాజీపేటలో ఉపాధిహామి ప్రణాళిక సభలో మాట్లాడుతున్న దృశ్యం

**మెదక్, నవంబర్ 18, ప్రభాతవార్త:** ఉపాధి హామీ పనులకు వెళ్లి నెలలు గడుస్తున్నా డబ్బులు రాలేదని చిన్నశంకరంపేట మండలం అంబాజీపేట ఉపాధి హామి కూలీలు ఆరోపించారు. శుక్రవారం గ్రామంలో సర్పంచి సాన సాయిలు అధ్యక్షతన ఉపాధి హామి పనులపై గ్రామ సభ నిర్వహించారు. ఉపాధి హామీ డబ్బులను వెంటనే చెల్లించాలని కూలీలు అధికారులను కోరారు. ముందస్తు పనులగురించి ప్రణాళికలపై చర్చించి తిర్మాణాలు చేశారు. టీఏ శ్రీనివాస్‌లు ఈ విషయం ఉన్నత అధికారుల దృష్టికి తిసుకెళ్లి డబ్బులు వచ్చేలా చూస్తామని వారికి హామి ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, ఉప సర్పంచి మాదవి, పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామి కూలీలు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం : ఎమ్మెల్యే

**వెల్దుర్తి, నవంబర్ 18 ప్రభాతవార్త:** మాసాయిపేట మండల పరిధిలోని రామాంతాపూర్ తండాకు చెందిన ధన్‌రాజ్‌కు రూ.39,500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. పేదలను ఆపదలో ఆదుకునేందుకు సీఎంఆర్‌ఎఫ్ ఎంతో దోహదపడుతుం దన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, రాజు, ధనుజ పాల్గొన్నారు.

## ఆపదలో అండగా సిఎం సహాయ నిధి : సర్పంచ్

**కొల్చారం, నవంబర్ 18 ప్రభాతవార్త:** పేదలకు ఆపదలో అండగా సీఎం సహాయ నిధి నిలుస్తుందని అప్పాజిపల్లి సర్పంచి చలం ఝాన్సీ లక్ష్మీ యాదగిరి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో అదే గ్రామానికి చెందిన సదాల వీరమ్మకు రూ.20 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదాల వీరమ్మ ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందగా ఎక్కువ మొత్తంలో ఖర్చు ఆవడంతో రూ.20 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేయడం జరిగిందన్నారు. చెక్కు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**దుబ్బాక, నవంబర్ 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతారెడ్డిపేట గ్రామంలో ఉప్పరి నాగవ్వ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే రఘునంధన్‌రావు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అదే గ్రామంలో వార్డు సభ్యుడైన వడ్ల స్వామి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుకున్న ఎమ్మెల్యే రఘునంధన్ రావు బాధితున్ని పరామర్శించడం. వీరి వెంట గ్రామ సర్పంచ్ పుట్లగారి శంకర్, నాయకులు అరిగె కృష్ణ, భూపతి, గ్రామ పెద్దలు కాకీ సైదులు, గ్రామస్తులు ఉన్నారు.

## ఒకే తరగతి గదిలో విద్యాభోదనలు

**-ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**

**-సరిపడా ఉపాధ్యాయులను భర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి**

**పెద్దేముల్, నవంబరు 18, ప్రభాతవార్త:** ఒకే తరగతి గదిలో విద్యాభోదనలు నిర్వహించడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎంసి చైర్మెన్ వెంకటేష్ అన్నారు. పెద్దేముల్ మండలంలోని గొటపల్లి ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతుల వరకు 58 మంది విద్యార్థులకు గాను ప్రధానోపాధ్యాయుడు, ఒక ఉపాధ్యాయుడు మాత్రమే విద్యాభోధనలు జరుపుతున్నారు. ప్రస్తు తం ఒకరు మెడికల్ లీవ్‌లో ఉన్నందున ఒక ఉపాధ్యాయుడుఒకే తరగతి గదిలో విద్యాబోధనలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు అర్థం కాలేక ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎంసి చైర్మెన్ వెంకటేష్, వార్డు మెంబర్ మైసని వెంకటేష్, గ్రామస్థులు శ్రైశైలం, తలారి గోరెప్ప, హరిజన్ నర్సి ములు, సాయులు, ఫయాజ్, ఇస్మాయిల్ తదితరులు చెబుతున్నారు. గతంలో ముగ్గురు ఉపాధ్యాయులు పనిచేసే వారని, వారిలో ఒకరిని డిప్యుటేషన్‌పై ఆత్మూర్ పాఠశాలకు పంపించినట్లు చెప్పారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని సరిపడా ఉపాధ్యాయులను భర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మెథడిస్ట్ జాతరలో అన్నదానం

**కోట్‌పల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త;** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెథడిస్ట్ 100వ జాతర సందర్భంగా దారూర్ సమీపంలో జరుగుతున్న మెథడిస్ట్ జాతరలో వడ్ల నందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ జాతరకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు విచ్చేస్తుంటారు.ఇక్కడ వచ్చిన వారికి అన్న దానం నిర్వహించడం ద్వారా ఎంతో తృప్తి కలుగుతుందని ఫౌండేషన్ చైర్మన్ వడ్ల నందు తెలిపారు. భక్తులకు కనీస సౌకర్యంతో పాటు అన్న దానం ఎంతో ముఖ్యమైనదని ఆయన అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో కొండాపూర్ కలాం సర్పంచ్ పరమేష్ సభ్యులు విజయ్ పాల్గొన్నారు.

## పేదలకు అండగా సిఎం సహాయ నిధి

**కొడంగల్, నవంబర్ 18ప్రభాతవార్త** ఆపదలో అత్యవసర సమయాల్లో కార్పొరేట్ ఆసుపత్రులో ఖరీదైన వైద్య అందించేందుకు సీఎం సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.కొడంగల్ మున్సిపాలిటీ రిధిలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కె.బాలప్పకు వైద్య చికిత్సల నిమిత్తం మంజూరైన రూ.80వేల ఎల్‌ఓసీ చెక్కును శుక్రవారం హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలుస్తున్నారని,అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తు ఎల్‌ఓసీ అందజే యడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ మధు సుదన్‌రావుయాదవ్,టీఆర్ఎస్ నాయకులు బాకారం అరుణ్‌కుమార్,నెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**షాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి చెన్నయ్య తెలిపారు. హైదరాబాద్‌లో శుక్రవారం టీపీసీసీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డితో కలిసి ఆయన టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసి షాబాద్ మండలం ముద్దెంగూడ ఎంపీటీ సీ పరిధి గ్రామాలకు ఎంపీ నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. టీఆర్ఎస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామన్నారు. కాంగ్రెస పార్టీ హయంలోనే దేశం, రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందింద న్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు ఎప్పు దు మద్దతుగా నిలుస్తారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## పాఠశాల మరమ్మతు పనులు ప్రారంభం

**మేడ్చల్, నవంబర్ 18. ప్రభాతవార్త ః** పాఠశాల అభివృద్ధికి పాటుపడటం అభినందనీయమని పూడూర్ గ్రామ సర్పం చ్ బాబు అన్నాడు. మేడ్చల్ మండలం పరిధి పూడూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న మరమ్మతు పనులను సర్పంచ్ శుక్రవారం ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల రూ 20 లక్షల వ్యయంతో గ్రామ పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు గాను మరమ్మత్తులు చేసి రంగులు వేసే క్రమం లో సైగల్ ఫౌండేషన్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నాడు. మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వమే కాకుండా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని అన్నాడు. సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల అభ్యున్నతికి విశేషమైన కృషి చేస్తున్నారని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రఘు, ఉప సర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు శ్రీకాంత్, శశికుమా ర్, పాఠశాల అభివృద్ధి కమిటి సభ్యులు మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, చెన్న యాదవ్, నాయకులు రేగు నాగేష్, శంకర్, బాబు, నాగరాజు తది తరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూల్‌లో అనంతకోటి మహోత్సవం

**కొత్తూర్, నవంబర్ 18, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలకలోని కొత్తూర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్(టీఎస్ఎస్ఓ) 5వ వార్షికోత్స వ సందర్భంగా టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి నివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన అనంత కోటి మహోత్స వం సందర్భంగా స్కూల్ ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా లక్ష్మినివాస్ మాట్లాడుతూ.... ఇక్కడ ఉన్న పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు ఎక్కువగా ఉండడం వల్ల కాలుష్యం పెరిగి విద్యార్థులకు అనేకమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థులు జ్ఞాపకశక్తిని పక్కదారి పట్టించే విధంగా కాలుష్యం ఎక్కువగా ఉందన్నారు. ఈ కాలుష్య నివారణకు విద్యార్థులు, ఉపాధ్యాయులు సహకరించి ప్రతి ఇంట మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాలన్నారు. కార్యక్రమాన్ని రాష్ట్రమంతా ఒక పచ్చని దూరంగా తీర్చిదిద్దడమే టీఎస్ఎస్ఓ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, టీఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యదరి ్శ ఆర్మీ వెంకటేష్, మీసాల వంశీ, జానకిరామ్, వెంకట్ ఉన్నారు.

## జగ్గంగూడలో ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన

**శామీర్‌పేట, నవంబరు 18, ప్రభాతవార్త** జగ్గంగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణం కు 20లక్షల రూపాయలు నిధులు మంజూరు కావటంతో నిర్మాణ పనులకు భూ మి పూజ చేసినట్లు జగ్గంగూడ గ్రామ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ-సంపన్ బోల్ గ్రామాల పరిధిలో ఆరోగ్యఉప కేంద్రం భవన నిర్మాణంకు ఆయన శ్రీకారం చుట్టారు. ఎన్‌హెచ్ఎం నిధులు 20లక్షల రూపాయల మంజూరుతో గ్రామ సరిధిలోని సర్వేనెంబరు 566గల భూమిలో భవననిర్మాణం చేపడు తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచు బుద్ది శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పద్మ, డాక్టర్ జాన్సీప్రియా, వార్డు సభ్యులు, నాయకులు అనిల్‌రెడ్డి, సాయిబాబు, నాగరాజు, రమేశ్, శివ, మహేశ్, బాల్‌రెడ్డి, వీరస్వామి, నరేందర్‌రెడ్డి, మల్లేశ్, నాగరాజుచారి, జహంగీర్, నారంరెడ్డి, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, రమేశ్, పద్మయ్య, చంద్రమౌళి, రవి, భాస్కర్, కొమురయ్య, బిక్షపతి, యాదయ్య, మల్లయ్య, వీరేశ్, మధు, కవిత, శమం త, రాగిణి, బాల్‌రాజ్, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యాసకులకు సర్టిఫికెట్ల పంపిణీ

**-జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి**

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి), నవంబరు 18, ప్రభాతవార్త** దేవరయాంజాల్‌లో గ్రామ పరిధిలో ఉన్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి సర్టిఫికెట్స్‌ను అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూం కుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో ఉన్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించి ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్స్‌ను ఆయన అందజేశారు. దేవరయాంజాల్‌లో గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందిన సర్టిఫికెట్స్ పొందిన వారు అవకాశాలను కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కేంద్రం వద్ద ఆర్టీసి బస్‌స్టాప్ ఏర్పాటుకు డిపో మేనేజర్‌తో మాట్లాడుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన,క్రీడల అధికారి బలరామరావు, మున్సిపల్ కమిషనర్ జైతురామ్‌నాయక్, సెంటర్ ఇన్‌చార్జి జానకిరాములు, ప్యాకల్టీస్, సిబ్బంది, అభ్యాసకులు, తదితరులు పాల్గన్నారు.

## గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**-అలియాబాద్ సర్పంచ్ కుమార్ యాదవ్**

**శామీర్‌పేట, నవంబరు 18, ప్రభాతవార్త** అలియాబాద్ గ్రామ పంచాయతీకి సంబంధించిన గ్రంథాలయ భవనం శిథిలా వస్థలో ఉన్నందున పక్కా భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయా లని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డికి అలియాబాద్ గ్రామ సర్పంచు జి.కుమార్‌యాదవ్, పలువురు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామం నుంచి గ్రామ సర్పంచు జి.కుమార్‌యాదవ్ తో పాటు పలువురు నాయకులు ఆయనను కలిసి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ప్రస్తుత గ్రంథాలయ భవనం గది శిథిలావస్థలో ఉన్నందున పుస్తకాలు వర్షాలు కురిస్తే తడిసి పోతున్నట్లు, పాఠకు లు కూడ గ్రంథాలయంలో చదువుకోలేని పరిస్థితి దాపురించిందన్నారు. ఆ గ్రంథాలయ భవనం స్థలంలో నూతనంగ గ్రంథాలయ భవన నిర్మాణంకు 50ల క్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డిని కోరినట్లు గ్రామ సర్పంచు జి.కుమార్‌యాదవ్ తెలిపారు. ఆయ నతో పాటు గ్రామ ఉపసర్పంచు ప్రభాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## కూల్చేసిన అన్నమయ్య గృహాన్ని వెంటనే నిర్మించాలి



యాత్రకు స్వాగతం పలుకుతున్న జై భారత్ నాయకులు

**పాపన్నపేట, నవంబరు 18, ప్రభాతవార్త** తిరుమల కొండపై సమతా అధ్యాత్మిక మూర్తి అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయస్వామి విగ్రహ ప్రాంగణాన్ని పునః ప్రతిష్ట చేయాలని కోరుతూ జై భారత్ అన్నమయ్య గృహ సాధనసమితి సంయుక్త ఆధ్వర్యంలో అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతులు విజయ శంకర స్వామి నేతృత్వంలో అన్నమయ్య గృహసాధన చైతన్య యాత్ర జరుగుతోంది. రెండు నెలలుగా రెండు రాష్ట్రలలో జై భారత్ ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నమయ్య గృహ సాధన చైతన్య యాత్రలో భాగంగా శుక్రవారం మెదక్ జిల్లాలోని ఏడుపాయల వన దుర్గ భవాని మాత దేవస్థానాన్ని చేరుకుంది.ఈ సందర్భగా ఈ ప్రాంతానికి వచ్చిన శంకరస్వామికి గృష సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి గణేష్‌గల్లా, జై భారత్ ఎస్సి పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి ఇమ్మయ్య ఆధ్వర్యంలో స్థానిక సభ్యులు దేవస్థాన అర్చకులు పుష్పాంజలితో స్వాగతం పలికి శాలువాతో తస్కరించారు.

ఈ సందర్భంగా ఏడు పాయల అర్చకులు 11 లక్షల యాభై వేల సంతకాల పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శంకరయ్య స్వామి మాట్లాడుతూ 2003లో తిరుమల కొండపై కూల్చేసిన సమతా అత్యాధ్మికమూర్తి అన్నమయ్య గృహాన్ని యథా స్థానంలో వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జైభారత్ జాతీయ కార్యదర్శి సత్యనారాయణ గోల,జై భారత్ ఎస్సి పోరట వేదిక రాష్ట్ర కార్యదర్శి ఇమ్మయ్య,నాయకులు రాఘవ దాస్, ప్రసాద్, వెంకటేష్, గగన్ పాల్గొన్నారు.



మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకుంటున్న బోయిన శ్రీహరి యాదవ్

**ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్**

## చైర్మన్‌గా శ్రీహరియాదవ్‌కు మరో ఏడాది పొడిగింపు

**సిద్దిపేట రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త :** ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ చైర్మన్‌గా చిన్నకోడూరు మండలం కస్తూర్తుపల్లి గ్రామానికి చెందిన పోచబోయిన శ్రీహరియాదవ్ పదవి కాలం మరో ఏడాది పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా శ్రీహరి యాదవ్ ఉత్తర్వుల కాఫీని అందుకున్నారు. శ్రీహరి యాదవ్ ఇప్పటికే గొర్రె కాపరులకు చేస్తున్న సేవలను అభినందిస్తూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా అకింతభావంతో పని చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా పోచబోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ గొర్రె కాపరుల సహకారంతో మంత్రి హరీష్‌రావు అశీస్సులతో అంకితభావం చిత్తశుద్దితో పని చేస్తానన్నారు. తనపై నమ్మకంతో మరో సారి బాధ్యతలు అప్పగించినందులకు ప్రభుత్వానికి, మంత్రి హరీష్‌రావుకు, పశుసంవర్ధకశాఖ ముఖ్య కార్యదర్శి అదార్ సిన్హాకు కృతజ్ఞతలు తెలిపారు.

## చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**గజ్వేల్, నవంబర్ 18 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సి పాలిటీ పరిధి 7వ వార్డుకు చెందిన శ్రీరామ్ యాదగిరి భవనంపై నుండి పడగా నడుముకు దెబ్బ తగిలి రెండు కాళ్ళు పనిచేయకపోవడంతో వారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న చెలిమి ఫౌండేషన్ గుర్రం తులసిదాస్, ప్రతినిధులు శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.3500 నిత్యావసర సరుకులు, రూ.6,500 నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదగిరికి నడుముకు దెబ్బతగిలి రెండు కాళ్ళు పనిచేయకపోవడంతో మంచానికి పరిమితం అయ్యాడని, అతని పరిస్థితి దారుణంగా ఉందని, అతనికి భార్య మాధవితో పాటు ఇద్దరు కుమారులు రామ్‌చరణ్, చైతన్యలు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం అతని కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు పిట్ల ఆంజనేయులు, గుంటుకు శ్రీనివాస్, టెంట్‌హౌజ్ నర్సింలు, నాగపురి రమేష్, గంగిశెట్టి నర్సింలు, చేపూరి సంతోష్, యాట ఆంజనేయులు, గంగిశెట్టి రమేష్, పెద్దూరి శ్రీనివాస్, నందాల కృష్ణ, తూము దేవేందర్, స్థానిక కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారిలు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**మిరుదొడ్డి, నవంబర్ 18, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన శేఖర్‌గౌడ్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా బాధితున్ని శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు పరామర్శి ంచారు. అలాగే విద్యుత్ షాక్‌తో ఇటీవల మృతి చెందిన పుల్లూరు సుమన్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. లక్ష్మీనగర్‌కు చెందిన భాస్కర్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని చెప్యాల, ఖాజీపూర్, మోతె గ్రామాలకు చెందిన పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బిజెపి నాయకులు దేవరాజు, మద్దెల రోశయ్య, మల్లేశం, అమర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతి

**మెదక్, నవంబర్ 18, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలగౌడ్, సత్తమ్మలు వివిధ అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. అలాగే మదూర్ సొసైటి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి కిష్టారెడ్డి మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి వారి అంత్యక్రియలలో పాల్గొని బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఒకే రోజు ఇద్దరు పార్టీ నాయకులు మృతి చెందడం బాదాకరం అని ఆయన అన్నారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, మాజీ సర్పంచి శ్రీమన్నారాయణరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, నాయకులు రామచంద్రం, యాదగిరి, అక్బర్, నర్సిలు, పోచయ్య, శ్యాములు, బాలయ్య, మల్లయ్య, సిద్దిరాములు, శోభన్, స్వామి, శ్రీకాంత్ రెడ్డి, శ్రావణ్, రాంచందర్‌గౌడ్, రమేష్ శ్యామ్ పాల్గొన్నారు.

## పూరిల్లు దగ్ధం

**మెదక్, నవంబర్ 18, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధం అయిన సంఘటన చిన్నశంకరంపేట మండలం వెంకటర్‌రావుపల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి జరిగింది. గ్రామానికి చెందిన గడ్డ క్రిష్ణ నివాస పూరిల్లుకు ఆకస్మత్తుగా మంటలు వ్యాపించడంతో గమనించిన కుటుంబ సభ్యులు బయటకు పరుగులు తీశారు. ఆధార్ కార్డు, బ్యాంకు, పట్టా పాస్ పుస్తకాలు, బియ్యం, నిత్యావసర సరుకులు పూర్తిగా కాలిపోయాయి. స్థానికులు రామాయంపేట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. రూ.50 వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాదితుడు వాపోయాడు. కనీసం ఉండటానికి కూడ ఇల్లు లేదని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## ఎల్‌వోసీ చెక్కును అందించిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్ రూరల్, నవంబరు 18 (ప్రభాతవార్త)ః** రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్యం కోసం అందిస్తున్న సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అందించారు.కొడంగల్ పట్టణంలోని గాంధీ నగర్ కాలనీకి చెందిన కే.బాలప్పకు మంజూరైన రూ. 80 వేల ఎల్‌వోసీ చెక్కును శుక్రవారం హైదరాబాద్‌లో తన నివాసంలో అందించారు. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయనిధి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసూదన్‌యా దవ్ పాల్గొన్నారు.

## అనంత"గిరి" ప్రదక్షిణకు తరలి వచ్చిన భక్తజనం

**వికారాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త:** పర్యావరణం, ఆధ్యాత్మికత ు కాపాడేందుకు అనంతగిరి ప్రదక్షిణం ఎంతగానో దోహదపడుతుందని, ఇలాంటి కార్యక్రమాల ు ప్రోత్స హించడం ప్రతి ఒక్కరి భాధ్యత అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి అన్నారు. హిందూ జన శక్తి ఆధ్వర్యంలో శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంత గిరి కొండల చుట్టూ అనంతగిరి "గిరి" ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గిరి ప్రదిక్షణ కు చుట్టూర ప్రాంతాల ప్రజలు, భక్తులు భారీగా తరలి వచ్చారు. ఈ పాదయాత్ర వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ భవాని మాత ఆలయం ండి ప్రారంభమై వికారాబాద్ అనంతగిరి కొండల చుట్టు ఉన్న గోదు మగూడ, జైదుపపల్లి, కెరెల్లి, బుగ్గరామలింగేశ్వర ఆలయం, అనంతగిరి ఆలయం వరకు దాదాపు 25 కిలో మీటర్ల పాదయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఆధ్యాత్మి కతతో పాటు పర్యావరణాన్ని కాపాడే ఉద్దేశంతో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని హిందూ జనశక్తి చేపట్టడం స్వాగతించాల్సిన విషయమని అన్నారు. ఈ సందర్భంగా హిందూ జనశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు లలిత్‌కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం పాదయాత్రకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుందని అన్నారు. ఈ ఆధ్యాత్మిక పాదయాత్ర వల్ల ప్రతి ఒక్కరిలో కొత్త పరివర్తన వస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్ ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, డాక్టర్ ఆనంద్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, హిందు జనశక్తి రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాస్ యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సదానంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

**షాద్‌నగర్, నవంబర్ 18, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ గీతా శివమారుతి అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాముల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమా న్ని గురుస్వామి సతీష్‌నాయర్ సమాక్షంలో కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. సుమారు 48 రోజుల పాటు ప్రతినిత్యం అయ్య ప్ప స్వాములకు అన్నదానం చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వామి సతీష్‌నాయర్ అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్ తదితరులతో కలిసి గురుస్వామి సతీష్‌నాయర్ వద్ద ఆశీర్వా దాలు తీసుకున్నారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి హరీష్‌రావు

## ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి : మంత్రి హరీష్‌రావు

**నంగునూర్, నవంబర్ 18, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం పాలమాకుల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా యాసంగి కమీషన్ ఎంతమేర వచ్చిందని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కౌలురైతులకు ఆధార్ లింక్ వేలిముద్రలో ఉత్పన్న మవుతున్న సాంకేతిక సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి డిఆర్డీఏ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీశ్రేణులు శ్రీకాంత్‌రెడ్డి, సోమిరెడ్డి, రాగుల సారయ్య, కుమార్, పరమేశ్వర్, అంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, గంగవ్వ, ఉమా ఉన్నారు.

## మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి


పోస్టర్‌ను అవిష్కరిస్తున్న దృశ్యం

**తొగుట, నవంబర్ 18 ప్రభాతవార్త :** ప్రపంచ మత్స్యకారుల దినోత్స వాన్ని ఈనెల 21న ఘనంగా నిర్వహించాలని ముదిరాజ్ మహా సభల అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ అదేశాల మేరకు రాష్ట్ర నాయకులు దామి గారి కనకయ్య, ముదిరాజ్ జర్నలిస్టు జిల్లా కార్య దర్శి ఉల్లెంగల సాయికుమార్, ముదిరాజ్ మండల అధ్యక్షుడు అకారం సత్తయ్య ఆధ్వర్యంలో శుక్రవారం తొగుట పెద్దమ్మ దేవాలయంలో వాల్ పోస్టర్ ను అవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ గ్రామన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభల అవిర్భావ దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జెండాలను అవిష్క రించాలని పిలుపునిచ్చారు. సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ముదిరాజ్‌లు పెద్దసంఖ్యలో పాల్గొనాలని తెలి పారు. కార్యక్రమంలో కొత్తపల్లి సత్తయ్య, బొద్దనం కనకయ్య, చిక్కుడు బాలమల్లు, బోయిని కనకయ్య, వలపు నారాయణ, చిక్కుడు గోపాల్, కొంగరి మహేష్, బర్రెంకల స్వామి, బాలరాజు, జంగిటి బిక్షపతి, గణేష్, పిట్ల వెంకటేష్, నగేష్, చిక్కుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా వెంకటేశ్వర్‌రావు

**బెజ్జంకి, నవంబర్ 18, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా మండల కేంద్రానికి చెందిన దోనె వెంకటేశ్వర రావును నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు పత్తెం నవీన్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా దోనె వెంకటేశ్వరరావు మాట్లా డుతూ పార్టీక అందిస్తున్న సేవలను గుర్తించి నా పై నమ్మకంతో రెండోసారి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా బాధ్యతలను కేటాయించార న్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మరోసారి పదవి అప్పగించి పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు నాసా కిట్ల పంపిణీ


విద్యార్థులకు నాసా కిట్లు అ ందిస్తున్న ఎసిపి సతీష్

**హుస్నాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీచైతన్య పాఠ శాల విద్యార్థులకు శుక్రవారం ఎసిపి వాసాల సతీష్ నేషనల్ ఎరోనాటిక్స్ స్పేస్ అడ్మిన్‌స్టేషన్(నాసా) కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం విద్యార్థులు నాసా ప్రాజెక్టులో అద్భుత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రాచైతన్య విద్యాసంస్థల చైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం లక్ష్మన్‌రావు, ఆర్ఐ రాజు, అకడమిక్ కోఆర్డినేటర్ నాయుడు, ప్రిన్సిపాల్ కృష్ణ వేణి, డిఎన్ సతీష్, ఏవో తిరుపతి, నాసా ఇంచార్జీ కృష్ణవేణి, ప్రైమరీ ఇంచార్జీ అశ్విని, ప్రీప్రైమరీ ఇంచార్జ్ నిరోష, పిటి రాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిన్నకోడూరు, నవంబర్ 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అనంత సాగర్‌కు చెందిన కొట్టే శ్రీకాంత్ యాదవ్(24) తండ్రి ఐలయ్య కటుంబ పరిస్థితుల వనల అర్థిక సమస్యలు తట్టుకోలేక అత్మహత్య చేసుకొని చనిపోయారు. బాధిత కుటుబాన్ని చిన్నకోడూరు మండల యాదవ సంఘం నాయకులు శుక్రవారం రూ. 22,600 అర్థిక సహాయాన్ని అందించారు. బాధిత కుటుంబానికి అర్థిక సహాయం అందించి మండల యాదవ సర్పంచ్‌లకు, ఎంపిటిసి, చైర్మన్ ప్రజాప్రతినిధులు, మండల యాదవ సంఘం అధ్యక్షులు కన్నెబోయిన రాజు యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు కన్నెబోయిన రాజు యాదవ్, సందేబోయిన నాగరాజు, తోటపల్లి రాజు యాదవ్, అనంతసాగర్ గ్రామ యాదవ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే టాలెంట్ పరీక్ష

**హుస్నాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త :** విద్యార్థుల ప్రతిభను గుర్తిం చేందుకే చెకముకి టాలెంట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయు రాలు బండారు మనీల అన్నారు. శుక్రవారం హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలోని ప్రభుత్వ పాఠశాలల్లో జ్ఞాన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 8,9,10వ తరగతుల విద్యార్థులకు టాలెంట్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పరీక్ష ప్రశ్న పత్రాలను హుస్నాబాద్ బాలికల పాఠశాల ఉపాధ్యాయులతో కలసి విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించడంతో పాటు వారి ప్రతిభశక్తిని వెలికి తీసేందుకు ఈపరీక్ష ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. పరీక్ష రాసి ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈనెల 22న హుస్నాబాద్ లోని బాలుర పాఠశాలలో మండల స్థాయి చెకముకి టాలెంట్ టెస్టు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పంజా రాజమల్లు, లకావత్ సుభాష్, జ్ఞాన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు చింతకింది శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్, మార్కండేయతో పాటు పాల్గొన్నారు.


ప్రశ్నా పత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

# పోడు భూముల గ్రామ సభలకు గ్రహణం

## రాంపూర్‌లోనూ గ్రామసభ బహిష్కరణ


రాంపూర్ గ్రామంలో పోడు భూములపై గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, నవంబర్ 18 ప్రభాతవార్త:** పోడు భూముల గ్రామసభలకు గ్రహణం పట్టు కుంది. నిన్న పోతంశెట్టిపల్లి, నేడు రాంపూర్‌లో వరుసగా రెండవ రోజు గ్రామసభలు బహిష్కరణ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోడు భూముల గ్రామసభలపై ఫారెస్ట్ అధికారుల నీలి నీడలు కమ్ముకున్నాయి. శుక్రవారం కొల్చారం మండలం రాంపూర్‌గ్రామంలోని గ్రామ పంచాయతీ లో పోడు భూముల గ్రామసభను ఫారెస్ట్ అధికా రుల తీరును నిరసిస్తూ రైతులు బహిష్కరించారు. దేవుడు వరం ఇచ్చినా పూజారి కరుణించలేదన్న చందంగా ఉంది పోడు భూముల రైతుల దుస్థితి. ప్రభుత్వం పోడు భూముల రైతులకు మేలు చేయా లనే ఉద్దేశంతో భూముల సర్వే పూర్తి కావడంతో గ్రామసభలను ఏర్పాటు చేసింది. కానీ ఫారెస్ట్ అధి కారులు లేని తిరకాసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఫారెస్ట్ అధికారుల తీరును నిరసిస్తూ రైతులు గ్రామసభను బహిష్కరించారు. గ్రామంలో మొత్తం 85 మంది రైతులు పోడు భూములను సాగు చేస్తుండగా, కేవ లం 21 మంది రైతులు మాత్రమే అర్హులని, వారికే పట్టా పాసుపుస్తకాలు మంజూరు చేస్తామని ఫారెస్ట్ అధికారులు ప్రకటించడంతో రైతులు ఆందోళనకు దిగారు. 85 మంది రైతులకు పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన సోమా శేఖర్ అనే రైతులు మాట్లాడుతూ గ్రామంలో ఓ ప్రజాప్రతినిధి కప్పుల కుంట, తేనెల కుంటలను ఆక్రమించుకొని పంటలు సాగు చేస్తున్నాడని, ప్రభు త్వం ఆ భూమిని స్వాధీనంచేసుకోవాలని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారుల తీరుతోనే రైతులకు నష్టం జరుగుతుందని సర్పంచి రాంరెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దార్ కిషోర్, ఎంపీ డీవో ప్రవీణ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, ఉప సర్పంచి ప్రభాకర్, పంచాయితీ కార్యదర్శి విఠల్, ఫారెస్ట్ అధికారులు శారదా, మాజీసర్పంచి సామల యాదగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.


కారోబార్, బిల్ కలెక్టర్ల నూతన కార్యవర్గం

## నూతన కార్యవర్గం

**చిన్నకోడూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :** కారోబార్ బిల్ కలెక్టర్ల మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కుడిగంటి సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా కొట్టిపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కదారి శంకర్, కోశాధికారిగా రవీందర్, కార్యవర్గ సభ్యులుగా నరేష్, మల్లేష్, రాజు, పున్నం బాబు, ఎల్లంగౌడ్, విఠల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాగల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్, జిల్లా గౌరవాధ్యక్షులు భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేసే పంటలు నమోదు చేసుకోవాలి

**హుస్నాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త :** రైతులు సాగుచేసుకునే పంటలను వ్యవసాయశాఖ అధికారులకు తెలిపి నమోదు చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణీత అన్నారు. శుక్రవారం నాగారం గ్రామంలో పంటనమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల పొలాల వద్దకు వెళ్లి పంటసాగు నమోదు గురించి రైతులకు అవగాహన కల్పించారు.

## గజ్వేల్‌లో నూతన కోర్టు భవనాన్ని నిర్మించాలి


అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు

**గజ్వేల్, నవంబర్ 18 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో నూతన కోర్టు భవనంతోపాటు సబ్‌కోర్టు నిర్మించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది పార్థసారధిరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని మహాత్మగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం కోర్టు భవనాన్ని పేల్చడం జరిగిందని, ప్రస్తుతం శిథిలావస్థకు గురై పెచ్చులు ఊడుతున్నాయని, తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ సబ్‌డివిజన్‌లో సబ్ కోర్టు వెంటనే మంజూరు చేయాలన్నారు. 2014 సంవత్సరంలో గజ్వేల్‌కు అదనపు కోర్టు మంజూరైందని, సిఎం కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, అలాగే గజ్వేల్ పట్టణంలో న్యాయ వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు అన్ని హంగులతో నూతన భవనాన్ని నిర్మిస్తే బాగుంటుం దన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నారా సుదర్శన్, జనరల్ సెక్రటరీ చారి, సీనియర్ న్యాయవాదులు వనం భాస్కర్, అశోక్‌రెడ్డి, కిరణ్‌సాగర్, ఎన్నెల్లి స్వామి, బి.రాజు, ప్రశాంత్‌కుమార్, నర్సింలు పాల్గొన్నారు.

## మహిళ రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**దుబ్బాక, నవంబర్ 18, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రభుత్వ పరిషత్ బాలి కల ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై, మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగిందిని మహిళ పోలీస్ స్టేషన్ అధికారిని దుర్గ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ నేరాకు చెక్ పెట్టాలంటే సైబర్ పోలీసులు చేస్తున్న సూచనలు తప్పక పాటించాలన్నారు. ఆన్‌లైన్ అప్పుల ఉచ్చుల్లో పడద్దన్నారు. ఏదైన నేరం జరిగినప్పుడు గాని ప్రమాదంలో ఉన్నామని గమనించినప్పుడు వెంటనే 100 కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎస్ఐ మహేందర్, పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు సత్యనారాయణ రెడ్డి, పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోలీస్ అధికారి


అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న హరీష్‌రావు

## 11 లక్షల మంది బాలికలకు హెల్త్ హైజానిక్ కిట్స్ పంపిణీ : మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా రూ.70 కోట్లతో 11 లక్షల మంది బాలికలకు హెల్త్ హైజా నిక్ కిట్స్ పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూని యర్ కళాశాల అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరు మన బడి కింద రూ.7300 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణకు నిధులు వెచ్చించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి నుంచి పై తరగతులు చదివే విద్యార్థినిలకు హెల్త్ హైజానిక్ కిట్స్ ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రూ.4 కోట్లతో బాలికల హైస్కూల్, బాలికల కళాశాలను అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. కార్పోరేట్ పాఠశాలల తరహాలోనే ప్రభుత్వ కళాశాలలను తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. ఇంటర్ చదివే విద్యార్థినిలు ఏ గ్రూప్‌లోనైనా టాప్ 10లో స్టేట్ ర్యాంకు వస్తే గోల్డ్ మెడల్ బహుమతిగా అందిస్తానని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పాఠ్యపుస్తకాలు అందించి విద్యను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, విద్యాశాఖ అధికారులు రవికాంతరావు, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పత్తి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**మర్కుక్, నవంబర్ 18 (ప్రభాతవార్త):** అధిక సాంద్రత పద్దతిలో సాగు చేసిన పత్తి పంటలను శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూని వర్సిటీ శాస్త్రవేత్తల బృందం సభ్యులు పరిశీలించారు. మండల పరిధిలోని నర్సన్నపేట, ఎర్రవల్లి, మర్కుక్ గ్రామాల్లో అధిక సాంద్రత పద్దతిలో సాగుచేసిన పత్తి పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ తిరుమలరావు మాట్లాడుతూ ఈ పద్దతిలో సాగుచేసిన రైతులకు మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. అధిక సాంద్రత పద్దతిలో సాగుచేసిన రైతులు అధిక దిగుబడి పొంది సంతోషంగా ఉన్నారని, మిగతా రైతులు కూడా అధిక సాంద్రత పద్దతిలో పత్తి సాగుచేసి ఆర్థిక అభివృద్ధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ రాంప్రసాద్, మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి, డాక్టర్ ప్రశాంత్, రాశి కంపెనీ ప్రతినిధులు నవీన్‌రావు, ఏఈఓలు విష్ణువర్థన్, రైతులు పాల్గొన్నారు.

## రైతును రాజుగా చూడాలన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యం

### -గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, నవంబర్ 18 (ప్రభాతవార్త):** రైతుల ప్రయోజనం కోసమే సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్‌లో వడ్ల కొనుగోలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతును రాజుగా చూడాలన్న సంకల్పం నిజం చేసి చూపిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. కరువు ప్రాంతాల్లో కాళేశ్వరం నీళ్ళు పారుతుంటే ప్రతిపక్ష నాయకుల కళ్ళలో కన్నీళ్ళు కారుతున్నాయని ఎద్దేవ చేశారు. రైతు అంటే గ్రామాల్లో అప్పులు తీసుకునే పరిస్థితి నుంచి అప్పులు ఇచ్చే స్థాయికి రైతులు ఎదగాలన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.5వేలు జమ చేస్తుందని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. కార్యక్రమం లో మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ, సూపర్‌వైజర్ మహిపాల్‌లు ఉన్నారు.


మార్కెట్‌లో వడ్ల కొనుగోలును పరిశీలిస్తున్న మాదాసు శ్రీనివాస్

# ఎంపి అరవింద్ ఇంటిపై దాడి హేయమైన చర్య

## బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త :** నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ అధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్సీ కవిత దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపైన టిఆర్ఎస్ జాగృతి గుండాలు విచక్షణా రహితంగా దాడులు చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఎమ్మెల్సీ కవిత దాడిచేసిన వారిని ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి దాడులకు పాల్పడం టిఆర్ఎస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఎంపి అరవింద్ ఇంటిపై దాడి చేసిన గుండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన ఎంపి అరవింద్‌ను రాజకీయంగా ఎదుర్కొలేక ఇలాంటి దాడులకు పాల్పడం సిగ్గు చేటన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఇలాంటి దాడుల ను ప్రోత్సహిస్తే బిజెపి కార్యకర్తలు అదే రీతిలో సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవితను, మంత్రులను, ఎంపిలను తెలంగాణలో తిరగకుండా చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండ్ల జనార్దన్, ఉడత మల్లేశం యాదవ్, బైరి శంకర్ ముదిరాజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


కవిత దిష్టిబొమ్మను ఊరేగింపు తీసుకవస్తున్న బిజెపి నాయకులు


కళా ఉత్సవాలలో విద్యార్థుల ప్రదర్శనల దృశ్యం

## ఘనంగా కళా ఉత్సవాలు

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 18 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని వెలుగు పాఠశాలలో శుక్రవారం మెదక్, హవేళిఘనపూర్ మండల స్థాయి కళా ఉత్సవాలను జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న కళలను వెలికి తీయడానికి కళా ఉత్సవాలు చాలా ఉపయోగపడతాయన్నారు. పలు పాఠ శాలల నుండి వంద మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని అద్భుత ప్రదర్శనలు ప్రదర్శించారు. మండల స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ నెల 22, 23, 24 తేదీలలో మెదక్‌లోని వెలుగు పాఠ శాలలో జిల్లా స్థాయి కళా ఉత్సవాల్లో ప్రదర్శనలు నిర్వహించడం జరుగు తుందని, విజేతలు రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కళా ఉత్సవాల్లో పాల్గొనాలని తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా స్వప్న, రవిలు వ్యవహరించారు. ఈ కార్య క్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం, సెక్టోరియల్ అధికారి సుభాష్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఎల్. మల్లారెడ్డి, సదన్‌కుమార్, స్టెల్లా, దేవుడా, సీఆర్‌పీ ఉమా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి ఉపాధ్యాయ కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి


నిరసన తెలుపుతున్న దృశ్యం

**కొల్చారం, నవంబర్18 ప్రభాతవార్త:** సమాన పనికి సమాన వేతనం చెల్లించి, కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగయ్య, రాష్ట్ర ఆడిట్‌కమిటీ కన్వీనర్ కె.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొల్చారంలోని కస్తూరిబా విద్యాలయం ముందు ఉపాధ్యాయ నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందిరి ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు ఇవ్వాలని, రాత్రి విధుల్లో నుండి మిన హాయించాలన్నారు. విద్యార్థులందరికీ ట్రంక్ బాక్స్‌లు, బెడ్ షీట్లు సమ కూర్చాలని, పార్ట్‌టైమ్ ఉద్యోగులను ఫుల్‌టైమ్ ఉద్యోగులుగా గుర్తించి వేత నాన్ని పెంచాలనే తదితర 20 డిమాండ్లతో టీపీటీఎఫన రాష్ట్ర వ్యాప్తంగా మూడంచెల ధర్నా కార్యక్రమాన్ని తలపెట్టిందన్నారు. ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా ఉంటుందని, డిసెంబర్ 3న డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా ఉంటుందని తెలిపారు. అధిక సంఖ్యలో కేజీబీవీ ఉపాధ్యాయులు పాలొనగని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల కార్యదర్శి సుబ్బారావు, బాధ్యులు యాదగిరి, రాజు, శ్రీకాంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కొమ్ము శ్రీనివాస్, కేజీబీవీ సిబ్బంది శ్వేతా, స్వప్న, లింగమణి, స్వప్న రాణి, వినోద, లక్ష్మీ, రీనా, చంద్రకళ, దేవి, రాజ్యలక్ష్మీ, సాలీబు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## తడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారు చేసుకోవాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న


తడి,పొడి చెత్తలపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త :** తడి చెత్తతో ఇంట్లోనే కంపోస్టు ఎరువులను తయారు చేసుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని నాలుగవ వార్డులో వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మనిర్బర్ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చైర్‌పర్సన్ రజితవెంకన్న వార్డులోని మహిళలకు తడి,పొడి చెత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇదివరకే ఇండ్లలో కంపోస్టు ఎరువులు తయారు చేస్తున్న వారి ఇండ్లను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెరుక భాగ్యరెడ్డి, ఇంచార్జి శానిటరీ ఇన్స్‌పెక్టర్ శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో రుణ విముక్తి క్యాంపు

**చిన్నకోడూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :** యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా అధ్వర్యంలో రుణ విముక్తి క్యాంపును చిన్నకోడూలో మండల కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు. రిజర్వాయర్లలో భూములు కోల్పోయిన రైతుల మొండి బకాయిలు పూర్తిగా వడ్డీ మాఫీ, అసలులో సైతం 80 నుంచి 90 శాతం రాయితీ సదుపాయం కల్పించినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. స్వయం సహాయక బృందాల నిరర్ధక అస్తులుగా పరిగనించబడిన ఖాతాలను సైతం పరిగణలోకి తీసుకొని రుణాన్ని ఏక కాలంలో(ఓటిఎస్) పరిష్కరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దాదాపు 200 మంది రైతులు తమ రుణాలను క్యాంపు ద్వారా పరిష్కరించకోవడం జరిగింది. బ్యాంకు అధికారులు చోరవతీసుకొని రుణ విముక్తి క్యాంపు తమ గ్రామ పరిసరాలలో నిర్వహించినందులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ డిస్ట్రిక్ మేనేజర్ శ్రీ సత్యజిత్, యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా రీజినల్ అధికారి తిలక్, ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ దయాకర్, బ్యాంక్ మేనేజర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : సర్పంచ్

**మర్కుక్, నవంబర్ 18 (ప్రభాతవార్త):** మత్స్యకారులు, ముదిరాజ్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని గంగాపూర్-యూసుఫ్‌ఖాన్‌పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గంగాపూర్-యూసుఫ్‌ఖాన్‌పల్లిలో గల కమ్మరోని కుంటలో 12వేల చేప పిల్లలను ముదిరాజ్, మత్స్య సొసైటీ సభ్యులతో కలిసి వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరామ్, దశరథ, వెంకటేష్, బీర్పాల్‌సింగ్, నాగరాజు, ప్రశాంత్, జగన్నాథ్‌సింగ్, రవి, మత్స్య శాఖ సొసైటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోయతుమ్మెద వాగులో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**బెజ్జంకి, నవంబర్ 18, ప్రభాతవార్త:** కార్తీకపౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులో గల మోయతుమ్మెద వాగు లో శుక్రవారం గ్రామానికి చెందిన పలువురుదంపతులు సామూహిక సత్యనారా యణ వ్రతాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.


సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు

## సెక్యూరిటీ సూపర్వైజర్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**మహిళ శిశు వికాస కేంద్రం జిల్లా మేనేజర్ సుగుణ**

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 18, ప్రభాతవార్త:** సెక్యూరిటీ సూపర్వైజర్స శిక్షణకుధరఖాస్తుల ఆహ్వానం ఆర్థికంగా వెనుకబడిన మహిళల నుండి సెక్యూరిటీ సూపర్ వైజర్స్ శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం జిల్లా మేనేజర్ ఎం సుగుణ శుక్రవారం నాడొక ప్రకటనలో తెలిపారు. సెక్యూరిటీ సూపర్వైజర్స్ శిక్షణ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ ద్వారా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇట్టి శిక్షణకు ఉమ్మడి జిల్లా పరిధిలోని (సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్) గ్రామీణ ప్రాంతాల మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 నుడి 35 సంవత్సరాల లోపు మహిళలు అర్హులని తెలిపారు. శిక్షణ 3 నెలల ఉంటుందని, అభ్యర్థులు ఇంటర్ పాస్ అయి ఉండాలని తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. శిక్షణన అనంతరం ఖచ్చితంగా ఉద్యోగం కల్పించబడుతుందని పేర్కొన్నారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థినులు ఈ నెల 25వ తేదీ సాయంత్రం 5:30 గంటల లోపు సంగారెడ్డి లోని బైపాస్ రోడ్డులో గల జిల్లా మేనేర్, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం) కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు అభ్యర్థి ఎస్ఎస్‌సి, ఇంటర్ మెమో, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ, తెల్లరేషన్ కార్డ్ లేదా ఆదాయ ధ్రువీకరణ, నివాస ధ్రువీకరణ, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ప్రతులు, ఆరు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేసి సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలను 9490242789, 9014009791, 9703039541 ఫోన్ నెంబర్స్‌లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఇట్టి అవకాశాన్ని అర్హులైన ఉమ్మడి జిల్లా గ్రామీణ ప్రాంత మహిళ, వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## ప్రభుత్వ పాఠశాల, కళాశాల పనితీరుపై సమీక్ష



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 18, ప్రభాతవార్త:** సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల సమస్యలపై ఆయా శాఖల అధికారులు, కళాశాల సిబ్బందితో స్థానిక ఎమ్మెల్యే జగ్గారెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కళాశాలలో, పాఠశాలలో ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యల గురించి అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలకు, కళాశాలకు నూతన భవనాల నిర్మాణం కొరకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధంచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సమీక్ష సమావేశం సందర్భంగా విద్యార్థులకు ఒడ్డిస్తున్న బోజనాన్ని పరిశీలించి, అక్కడ విద్యార్థులకు ఇస్తున్న బోజనాన్ని ఎమ్మెల్యే కూడా బోజనం చేశారు. తాను చదువుకున్న కళాశాలలో చదివిన క్లాస్‌రూమ్ ముందు కూర్చొని ఎమ్మెల్యే జగ్గారెడ్డి బోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్‌లు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కల్కిఅమ్మ భగవన్ సహస్ర దీపాలక్ష్మీ పూజలు



కల్కిఅమ్మ భగవన్ సహస్ర దీపా లక్ష్మీ పూజల్లో పాల్గొన్న భక్తులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 18, ప్రభాతవార్త:** కార్తీక మాసం శుక్రవారం సందర్భంగా కల్కిఅమ్మ భగవన్ సహస్ర దీపా లక్ష్మీ పూజను శుక్రవారం సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిర్మాలజగ్గారెడ్డి, పద్మినిదామోదర్ రాజనర్సింహ, స్వాతి, అరుణ, మధూరి, లోకేశ్వరి, నాగ రాజు, అరుణసత్యానారాయణలతో పాటు 1,200 మంది భక్తులు హాజరయ్యారని నిర్వహకులు తెలిపారు. హాజరైన భక్తులు దీపాలు వెలిగించి పసుపు, కుంకుమ స్వీకరించారు. ఆరోగ్యం, ఐశ్వర్యం బాంధవ్యైల సక్యాతకోసం పూజలు నిర్వహించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు.

## ఆటో మొబైల్ రంగంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి అవకాశాలు

**నర్సాపూర్, నవంబర్ 18, ప్రభాతవార్త:** ఆటో మొబైల్ ఇంజనీరింగ్ పరిశ్రమ రంగంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి ఉద్యోగాలు లభించడంతో పాటు బివిఆర్ఆర్ఐటీ ఇంజనిరింగ్ కళాశాలలో గో కార్ట్ రన్‌వే ట్రాక్ ఏర్పాటు చేయగా ఇంజనిరింగ్ విద్యార్థులకు ఎంతో ఉపయో గపడు తుందని విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కెవి విష్ణురాజ్ తెలిపారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటీ ఇంజనీరింగ్ కళా శాల ఆవరణలో గో కార్ట్ రన్‌వే ట్రాక్‌ను విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కెవి విష్ణురాజ్ చేతుల మిదుగా ప్రారంభించారు. విష్ణు విద్యా సంస్థల వైస్‌చైర్మన్ రవిచంద్రం, రాజగోపాల్ పాల్గొన్నారు.

## హైకోర్టులో చిల్కూర్ పూజారి పిటీషన్ తిరస్కరణ

**-కమిటితోనే ఆలయం అభివృద్ధి గున్నాల వంశీయులు**

**మొయినాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త :** తెలంగాణలో మరో తిరుపతిగా పేరు పోందిన మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ బాలాజీటెంపుల్ పూజారి సౌందర్యరాజన్ పిటిషన్ ను హైకోర్టు తిరస్కరించింది, కోన్ని సంవత్సరాలుగా చిల్కూర్ బాలాజి దేవస్థానం ఎండోన్‌మెంట్‌లో కేసు వివాదం నడుస్తుంది, జిల్లా కోర్టులో చిల్కూర్ బాలాజి దేవస్ధానం ప్రధాన అర్చకులు సౌందర్యరాజన్ ఎండోన్‌మెంట్‌లో కలపాలని హైకోర్టులో పిటిషన్‌వేసారు, నవంబర్ 7వ తారీఖున ఈ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది, దినితో గత కోన్ని సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధి కోసం కమిటి వేయాలని ప్రభుత్వాన్ని గున్నాల వంశీయులు నర్సింహారెడ్డి రామచెంద్రారెడ్డి, సుదాకర్ రెడ్డిలు కోరుతున్నారు, చిల్కూర్ దేవస్ధానం డిప్యూటి కమిషనర్ ఎండోన్‌మెంట్‌లో పూర్తి వివరాలు తెలుసుకోని గున్నాల వంశీయులకు అనుకూల తీర్పు ఇచ్చారు, ఈ సందర్భంగా గున్నాల వంశీయులు మాట్లాడుతూ దేవాలయం అభివృద్ది చెందాలంటే గున్నాల వంశీయులు చైర్మెన్‌గా ఉంచి కమిటి వేయాలని కోరడంతో దేవస్ధానం ప్రధాన అర్చకులు సౌందర్య రాజన్ జిల్లా కోర్టు, మరియు హైకోర్టులో వేసిన పిటిషన్‌లను కోర్టులు తిరస్కరించడంతో గున్నాల వంశీయుల మైన మాకు అనుకూల తీర్పు వచ్చిందన్నారు.

### ఎంఎస్ ధోనీని బ్రాండ్ ప్రచారకర్తగా ఎంచుకున్న జీస్క్వేర్

దక్షితభారతదేశంలో అతిపెద్ద, అనుభజ్ఞుడైన ప్లాట్ ప్రమోటర్ జీస్క్వేర్ తాము క్రికెటింగ్ లెజెండ్ మహేంద్ర సింగ్ దోనితో భాగస్వామ్యం చేసుకు న్నట్లు వెల్లడించింది. ఎంఎస్ దోనీతో ఈ భాగస్వామ్యంతో భారత నగరా లైన హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కోయంబత్తూరులలో వారి ప్రగతి శీల, శక్తివంతమైన వృద్ధి వ్యూహం పునరుద్ఘాటిస్తుంది. జీస్క్వేర్ హౌసింగ్ సీఈఓ ఈశ్వర్ మాట్లాడుతూ ఆధునిక యుగపు విజయవంతమైన బ్యాట్స్‌మెన్ మరియు నాయకునితో కలిసి పని చేయడంపట్ల సంతోషంగా ఉన్నాం.

## నేటి నుంచి అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు



అయ్యప్పస్వామి ఆలయం

**సదాశివపేట, నవంబర్ 18, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయం 25వ వార్షికోత్సవ ఉత్సవాలను ఈ నెల 19, 20,21 మూడు రోజుల పాటు నిర్వహించే ధార్మిక కార్యక్రమాలలో భక్తులు ఎత్తున పాల్గొనాలని శ్రీ అయ్యప్ప సేవా సమితి గురుస్వాములు ఓదెల ప్రభు, గురుస్వామి గోనె శంకర్, గురుస్వామి సుధాకర్‌స్వామి, చింతాగోపాల్, గురుస్వామి నాయుడు, గురుస్వాము లు ఓదెల రవిస్వామి, నాగేష్‌స్వామి, దత్తుస్వామిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకకళ్యాణార్థమై పట్టణంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం నిర్మించి 25సంవత్సరాల సందర్భంగా ఆలయంలో మూడు రోజుల పాటు జ్యోతిర్వాస్తు, విద్యాపీఠం, బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వరశర్మ సిద్దాంతి వైదిక నిర్వాహణలో అయ్యప్ప సేవా సమితి అధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. గణపతిపూజ, పుణ్యహవాచనం, రక్షాబంధనం, మాతృగా యోగిని క్షేత్ర పాలక నవగ్రహ దేవత అవాహనం, అగ్ని ప్రతిష్ట, గణపతి ఆవాహనం జరుగును. 4గంటలకు సంగమేశ్వర ఆలయం నుండి 1008మంది భక్తులచే కలశాల ఊరేగింపు, సాయంత్రం పడిపూజ. 21న అయ్యప్ప మృత్యుం జయ హవనం, పూర్ణాహుతి, సాయంత్రం మహాసోపాన పడిపూజ, విశేష హారతి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌స్వామి, జిల్లా ఎస్పీ రమణకుమార్, మాన్యశ్రీ అరుణ్ గురుస్వామి, బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ, హైద్రాబాద్, భాస్కర్‌రావు అయ్యప్ప సేవ ఐక్యవేదిక అధ్యక్షులు నాయిని బుచ్చి రెడ్డిలు పాల్గొంటారన్నారు. సదాశివపేట, మండల గ్రామాల అయ్యప్ప మాలధా రణ స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులు పొందాలి

**ఓబిసి మోర్చ మండల ఉపాధ్యక్షులు సంగమేశ్వర్**



గోదావరి అంజిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**సదాశివపేట, నవంబర్ 18, ప్రభాతవార్త:** బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి జన్మదినం సందర్భంగా రామచంద్రాపురంలోని క్యాంప్ కార్యాలయంలో సదాశివపేట ఓబిసి మోర్చ మండల ఉపాధ్యక్షులు కొల్కూరు సంగమేశ్వర్ అధ్వర్యంలో ఆమెను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలకాలం ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులతో ప్రజాసేవకు అంకితం కావాలని, నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజాసేవ చేస్తూ ఆపదలలో ఉన్న వారికి అండగా యస్ఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్న మంచి మనస్సు ఉన్న మహరాణి రాబోయే రోజులలో మంచి మంచి ఉన్నత పదవులు పొంది ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరేందర్, శ్రీనివాస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

**-పాలమూరు యూనివర్శిటి అధ్యక్షులు పులిందర్‌గౌడ**

**కొడంగల్, నవంబర్ 18ప్రభాతవార్త**

పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడు దల చేయాలని డిమాండ్ చేస్తు శుక్రవారం పాలమూరు యూనివర్శిటి బీసీ వి ద్యార్థి సంఘం అద్వర్యంలో కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో ప్లేకార్డులతో నిం ాసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా బీసీ విద్యార్ది సంఘం యూ నివర్శిటీ అద్యక్షులు పులిందర్‌గౌడ్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం గత 3 సంవ త్సరాలుగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లు విడుదల చేయకుండా నిరుపేద విద్యార్దుల చదువుల పట్ల తీవ్ర వివక్షత చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 7లక్షల20వేల మంది విద్యార్దులకు సంబం దించి రూ.3200 కోట్లు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ గత 3 ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రైవేట్ కళాశాల్లో చదువుతున్న పేద విద్యార్థులకు రియంబర్స్‌మెంట్ అందకా మద్యలోనే చదువులు ఆపేయడం జరుగుతుం దన్నారు. మరికొందరు పరీక్షల సమయంలో మెమోల జారీ సమయంలో విద్యా ర్థులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డా రు. విద్యార్థుల ఆత్మహత్యకు ప్రభుత వ్వమే బాధ్యత వహించాలన్నారు. త్వరలోనే పెండింగ్ నిధులను విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్దులు ఉద్య మాలను కొనసాగిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ విద్యార్ది సంఘం నాయకులు రాఘవేందర్, విద్యార్దులు అనిల్, మహేష్, శివ, వేణుప్రసాద్, అబ్దు ల్, శివానంద్, అరుణ, శాలిని, మంగిభాయి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా టిఆర్ఎస్ కార్మిక విభాగం

**టిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్**

**సంగారెడ్డి, నవంబర్ 18, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మార్గదర్శకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గంలోని కార్మికుల సంక్షేమానికి టిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం అండగా నిలుస్తోందని కార్మిక విభాగం రాష్ట్రకార్యదర్శి యాదగిరి యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన పారిశ్రామిక విధానం మూలంగా పెద్ద ఎత్తున నూతన పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. ఇటీవల మూసివేయబడ్డ విశాక ఇండస్ట్రీస్, ఇంపీరియల్ గార్మెంట్ పరిశ్రమ కార్మికులకు యాజమాన్యంతో చర్చించి మెరుగైన నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల విశాఖ ఇండస్ట్రీస్ కార్మికులకు చట్ట ప్రకారంగా రావాల్సిన 5 లక్షల రూపాయల బెనిఫిట్స్‌తో పాటు అదనంగా ఒక్కొక్కరికి మరో 10 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. పటాన్‌చెరు ఇంపీరియల్ గార్మెంట్స్ పరిశ్రమలో శాశ్వత కార్మికులుగా పనిచేసిన 156 మంది కార్మికులకు వారు పేనిచేసిన సంవత్సరానికి 22 వేల రూపాయల చొప్పున అదనంగా 3 లక్షల రూపాయల నుండి 5 లక్షల రూపాయల వరకు ఇప్పించడం జరిగిందని తెలిపారు. నూతన పరిశ్రమల్లోనూ స్థానికులకే ఉద్యోగ అవకాశాలు అందించేలా యాజమాన్యాలకు సైతం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. కార్మిక పక్షపతిగా పేరుందిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ కార్మికులకు ఎల్లప్పుడూ టిఆర్ఎసన పార్టీ కార్మిక విభాగం అండగా ఉటుందని తెలిపారు.



పుల్, ఫైనల్ సెటిల్మెంట్ పత్రాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి అందజేస్తున్న ఇంపీరియల్ గార్మెంట్స్ కంపెనీ ప్రతినిధులు



వీరన్న గూడెంలో గ్రానూల్స్ సంస్థ సహకారంతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## గ్రామాల అభివృద్ధికి పరిశ్రమల సహకారం అభినందనీయం : ఎమ్మెల్యే

**గుమ్మడిదల, నవంబర్ 18, ప్రభాతవార్త:** గ్రామల అభివృద్ధికి పరిశ్రమల యాజమాన్యాలు తోడ్పాటు అందించడం అభినందనీయమని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల పరిధిలోని వీరారెడ్డిపల్లిలో గ్రాన్యూల్స్ పరిశ్రమ తమ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా నిర్మించి 100 కేఎల్ ఓవర్ హెడ్ ట్యాంకును ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, గ్రాన్యూల్స్ పరిశ్రమ సిహెచ్ఆర్ఓ ఉమారావు తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి 33 లక్షల రూపాయల వ్యయంతో 3 వేల మంది ప్రజలకు తాగునీటిని అందించేలా ట్యాంక్ నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. ఇదే స్ఫూర్తితో నియోజకవర్గంలోని పరిశ్రమల యాజమాన్యాలు గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించాలని సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా మిషన్ భగరథ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. పల్లె ప్రగతి ద్వారా ప్రతి గ్రామంలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. అనంతరం గుమ్మడిదలలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పిటీసీ, కుమార్ గౌడ్, వీరన్న గుడెం గ్రామ సర్పంచ్ మమతవేణు, గుమ్మడల సర్పంచ్ నరసింహారెడ్డి, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సీని యర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమాఖ్య ఆధ్వర్యంలో సూపర్‌స్టార్ కృష్ణ సంతాప సభ



కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**సదాశివపేట, నవంబర్ 18, ప్రభాతవార్త:** పట్టణంలోని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు పృధ్వీరాజ్ అధ్వర్యంలో సినిమా హీరో సూపర్ స్టార్ కృష్ణ సంతాప సభ నిర్వహించి కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వెసి నివాళులు అర్పించారు. అభిమానులు దామోదర్, సంగిశెట్టి, రవి, ప్రసాద్, అమర్, శ్రీనివాస్, మనోహర్, మణేయ్య, నందు, శశిధర్, నర్సింగ్‌రావు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**హత్నూర, నవంబర్ 18, ప్రభాతవార్త:** హత్నూరలో నూతనంగా నిర్మించతలపెట్టిన పాఠశాల భవనంకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనంకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అన్నారు. ప్రజల అవసరాల దృష్ట్యా ప్రాణాళిక బద్ధంగా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలు, జెడ్పిటీసీ ఆంజనేయులు, సర్పంచ్ వీరాస్వామి గౌడ్, టిఆర్ఎస్ నాయకులు రవికుమార్, నర్సింహారెడ్డి, మంగపురం వీరేశం, కిషోర్, ఆసీఫ్, అజ్మత్, మెహరాజ్, పెంటేష్, విఠల్‌రెడ్డి, ఎ కిష్టయ్య, జి రాములు, వెంకటేశం గుప్తా, కౌడిపల్లి వెంకటయ్య, ఆశయ్య, అఫ్జల్, ఇస్మాయిల్, హాజీజ్, యాదగిరి, శంకర్, జహీర్, మల్లేశం, పెంటేష్, వెంకట్‌రెడ్డి, సోహెల్, మహ్మద్ గౌస్, కిషన్, దుర్గారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సమస్యను పరిష్కరించాలి : సిపిఐ డిమాండ్



కంది ఎంపిడీవో విశ్వప్రసాద్ కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఎం ఏ కాజా

**కంది, నవంబర్ 18, ప్రభాతవార్త:** మంచినీటి సమస్య పరిష్కరించాలని కంది మండల ఎంపీడీవో విశ్వప్రసాద్, భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కంది మండల భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు ఎం ఏ కాజా మాట్లాడుతూ మిషన్ భగరీథ ద్వారా త్రాగే నీరు సప్లై రాకపోవడంతో ప్రజలు మంచినీటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, మంచినీటి సమస్య ఎప్పుడు వస్తుందో తెలియడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు అడుగుతూ మాకు తెలియదు అని సమాధానం చెబుతున్నారని అన్నారు. గ్రామాలలో మంచినీరు రాకపోవడంతో గ్రామాలో డప్పు పాటించి తెలియజేయాలని ప్రత్యేకంగా ట్యాంకర్ల ద్వారా మంచినీటి సప్లై చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండి సలాం, నర్సింలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### గోల్డ్ డ్రాప్‌తో చేసిన స్నాక్స్ ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి

గోల్డ్ డ్రాప్‌తో చేసిన స్నాక్స్ ఎక్కువ కాలం నిల్వఉండడం తో పాటు రుచికరంగా ఉంటాయని గోల్డ్‌డ్రాప్‌సేల్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ మితేష్ లోహియా అన్నారు. ఆయన మాట్లాడుతూ మనం ఎక్కడ ఉన్నా ఆకలిమాత్రం వేస్తూనే ఉటుందన్నారు. భారతదేశవ్యాప్తంగా ఏ సమయంలోఅయినా అంటే ఉదయం 11గంటలైనా, సాయంత్రం 5 గంటలైన లేదంటే అర్థరాత్రి అయినా సరే ఆహారం మాత్రం లభ్యమవుతూనే ఉంటుందన్నారు



నూతన పిఎసిఎస్ చైర్మన్‌గా లక్ష్మీబాయికి బాధ్యతలు అప్పగిస్తున్న డైరెక్టర్లు, డిసిసిబి బ్యాంక్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్

## నూతన పిఎసిఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీబాయి

**కంగ్టి, నవంబర్ 18, ప్రభాతవార్త:** కంగ్టి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్‌గా లక్ష్మీబాయి ని డైరెక్టర్‌లు శుక్రవారం నాడు ఎన్నుకోవడం జరిగింది. గతంలో సొసైటీ చైర్మగా మారుతిరెడ్డి, సీఈఓ రమేష్‌లు కలిసి డబ్బులు దూర్వినియోగం చేసినట్లు రుజువు అవ్వడంతో చైర్మన్‌ను, సీఈఓను సస్పెండ్ చేశారు. ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న లక్ష్మీబాయిని చైర్మన్‌గా పూర్తిబాధ్యతలను నారాయణఖేడ్ డిసిసి బ్యాంక్ మేనేజర్ ఖలిముద్దీన్, ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్, ఆయ గ్రామాల డైరెక్టర్లు, లక్ష్మీబాయి కి చైర్మన్‌గా పూర్తిబాధ్యతలు అప్పగించి, ఆమెకు పూల మాలతో అందరు ఘనంగా సన్మానించి, మిఠాయిలను పంచుకొని ఆమెకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటానని, ఎల్టీ లోన్లు, క్రాప్ లోన్లు రైతులు డిసిసి బ్యాం క్‌లోనుండి తీసుకొని, లోన్లు తిరిగి బ్యాంక్‌లో నిర్దేశించిన సమాయానికి కుట్టుకోని లాభాలు పొందాలని ఆమె బ్యాక్ ఖాతాదారులకు, రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల డైరెక్టర్లు వైజ్యనాథ్ పటేల్, దిగంబర్ రావ్ పటేల్, కుపెందర్‌రెడ్డి, పండరి, ఇందిరమ్మ, వైజ్యనాథ్, మాజీ జెడ్పీటీసీ సర్దార్ నాయక్, మహిపతి, పట్నె సంతోష్, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

**ఎమ్మెల్యే ఆనంద్**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

**మర్పల్లి నవంబర్ 18 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్దకంగా నిధులు మంజూరి చేయడం జరుగు తుందని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. మర్పల్లి మండలంలోని బిల్కల్ గ్రామంలో శుక్రవారం నీతో నేను కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ఎంపిటీసీ అధికారులతో కలిసి గ్రామంలోని వీధులను పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పాడుబడిన బావులు పూడ్చివే యాలన్నారు. పారిశుధ్యం పాటించాలన్నారు. ప్రతి మంగళవారం పశువుల డాక్టర్ తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. గ్రామంలో మౌలిక వసతు లు కల్పించాలని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని గ్రామాల అభివృద్ధితో పాటు పలు సంక్షేమ పథకాలని అమలు చేసిన ఘనత టి.ఆర్.ఎస్ ప్రభుత్వందే అన్నారు. గ్రామాలలోని సమస్యలు తెలుసుకుని ఒక్కొక్కటిగా పరిష్కరించడం కోసమే "నీతో నేను" కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామంలో గ్రామ ప్రజలను సమ స్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమలంలో పలువురు నాయ కులు పలు శాఖల అధికారులు గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## గ్రామీణ ప్రజలకు, వివాహాలకు, యాత్రలకు ఆర్టీసీ బస్సులు ఎంతో శ్రేయస్కారం

**నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేషయ్య**



ప్రజల వద్దకు ఆర్టీసీ సర్వీస్ అనే కార్యక్రమంపై ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తున్న నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేషయ్య

**సంగారెడ్డి, నవంబర్ 18, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రజలకు, వివాహాలకు, యాత్రలకు ఆర్టీసీ బస్సులు ఎంతో శ్రేయస్కారమని నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేషయ్య అన్నారు. శుక్రవారం నాడు రేగోడ్ మండల పరిషత్ కార్యాలయంలో "ప్రజల వద్దకు ఆర్టీసీ సర్వీస్" అనే కార్యక్రమంపై ప్రజల, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ నారాయణఖేడ్ డిపో లాభాల బాట నడిపించేందుకు ప్రనత్యేక కార్యచరణ చేస్తున్నామని అన్నారు. తిరుపతి దర్శనం టికెట్‌తో సహా రవానా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. ప్రతిరోజు సంగారెడ్డి నుండి మద్యాహ్నం 12 గంటలకు తిరుపతికి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉందని ఆయన తెలిపారు. శబరిమల వెళ్లే వారికోసం ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. వివాహ ఇతర ఫంక్షన్‌లకు ఆర్టీసీ బస్సులను 10 పదిశాతం డిస్కౌంట్‌తో నడుపుతున్నామని అన్నారు. కార్గో సర్వీసులను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. జిల్లా కేంద్రం మెదక్, రేగోడ్, పెద్దశంకరంపేట, చీకోడ్ మీదుగా సెటిల్ బస్సు నడుతున్నామని డీఎం తెలిపారు. జహీరాబాద్, నిజామాబాద్ బస్సును నారాయణఖేడ్, రేగోడ్, వట్‌పల్లి మీదుగా నడుపుతున్నామని తెలిపారు. గ్రామ ప్రజలుకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ప్రయాణీకలు ఆర్టీసీ బస్సులోనే వెళ్లానని అన్నారు. ఆర్టీసీ బస్సులు ప్రజలకు ఎంతో శ్రేయస్కారమని డిపో మేనేజర్ మల్లేషయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ అధికారి పాండు, బస్సు పాస్ కౌంటర్ అధికారి శివశంకర్, రేగోడ్ సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ నర్సింలు, జగరాల మాజీ సర్పంచ్ మోతిరామ్, కొండాపూర్ నర్సింగరావు, రిటైర్డ్ ఆర్టీసీ అధికారి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### ఈఎస్ టిఓడీఐ హెల్త్ ఫౌండేషన్ ప్రచారానికి ఫార్మాస్యూటికల్స్ మద్దతు

దేశంలో మయోపియా మహమ్మారి అండ్ పెరుగుతున్న మయోపిక్ పిల్లలపై అవగాహన కల్పించే ప్రయత్నంలో ఈఎస్టిఓడీ ఫార్మాస్యూటికల్స్ స్ట్రాబిస్మస్ కలిసి ఈఎస్టిఓడీ ఐహెల్త్ ఫౌండే షన్ నిర్వహించిన మయోపియా అవేర్నెస్ వీక్ క్యాంపెయిన్‌కు మద్దతు ఇస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని డాక్టర్ అలోకాస్ ఐహాస్పిటల్ పీడియాట్రిక్ ఆప్తాల్మాలజిస్ట్ అండ్‌స్ట్రాబెంట్ సర్జన్ ఆలోకా హెడ్ మాట్లాడుతూ యువకులలో అత్యంత సాధారణ కంటి పరిస్థితి ఇది దూరం వీక్షణ కోసం అస్పష్టమైన దృష్టికి దారితీస్తుందన్నారు. గత రెండేళ్లలో హైదరాబాద్‌లో మ యోపియాతో బాధపడుతున్న పిల్లల సంఖ్య ఖచ్చితంగా పెరిగి నప్పటికీ ఇది దేశవ్యాప్త సమస్య అని దీనిని జరగకుండా నిరోధిం చాల్సిన అవసర ముందన్నారు.